https://teluguislam.net



# ఇస్తేఖారా నమాజు

## (మంచి నిర్ణయాన్ని ఆశిస్తూ చేసే నమాజు)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ﷺ కథనం ప్రకారం: ప్రవక్త ముహమ్మద్ﷺ మాకు ప్రతి పనికి **'ఇస్తేఖారా దుఆ'** (శుభాలను కోరే ప్రార్థన) నేర్పేవారు. ఎలాగైతే ఖుర్ఆన్ సూరాను నేర్పుతారో.

మీరు ఏ పనినైనా చేయాలనుకుంటే 'ఫర్జ్' నమాజులో తప్ప ఇతర నఫిల్ నమాజు రెండు రకాతులు చదివి ఇలా పఠించాలి.

اللَّهُمَّ إِنِّي أَسْتَخِيرُكَ بِعِلْمِكَ وَأَسْتَقْدِرُكَ بِقُدْرَتِكَ وَأَسْأَلُكَ مِنْ فَضْلِكَ الْعَظِيمِ فَإِنَّكَ تَقْدِرُ وَلَا أَقْدِرُ وَتَعْلَمُ وَلَا أَعْلَمُ وَأَنْتَ عَلَّامُ الْغُيُوبِ ، اللَّهُمَّ إِنْ كُنْتَ تَعْلَمُ هَذَا الأَمْرَ خَيْرٌ لِي فِي دِينِي وَمَعَاشِي وَعَاقِبَةِ أَمْرِي فَاقْدُرْهُ لِي وَيَسِّرْهُ لِي ثُمَّ بَارِكْ لِي فِيهِ وَإِنْ كُنْتَ تَعْلَمُ أَنَّ هَذَا الأَمْرَ شَرٌّ لِي فِي دِينِي وَمَعَاشِي وَعَاقِبَةِ أَمْرِي فَاصْرِفْهُ عَنِّي وَاصْرِفْنِي عَنْهُ وَاقْدُرْ لِي الْخَيْرَ حَيْثُ كَانَ ثُمَّ أَرْضِنِي بِهِ.

''అల్లాహుమ్మ ఇన్నీ అస్‌త ఖీరుక బి ఇల్మిక వలస్‌తఖ్ దిరుక బి ఖుద్‌రతిక, వ అస్‌అలుక మిన్ ఫజ్లికల్ అజీమి. ఫ ఇన్నక తఖ్‌దిరు, వలా అఖ్‌దిరు వ తాలము,వలా ఆలము, వ అన్‌త అల్లాముల్ గుయూబ్. అల్లాహుమ్మ ఇన్ కున్‌త తాలము అన్న హాజల్ అమ్ర (తమ అవసరాన్ని గురించి విన్నవించాలి) ఖైరన్ లీ ఫీ దీనీ, వ మఆషీ, వ ఆఖిబతి అమ్‌రీ – ఫఖ్‌దుర్‌హు లీ, వ యస్సిర్‌హు లీ, సుమ్మ బారిక్ లీ ఫీహి, వ ఇన్ కున్‌త తా'లము అన్న హాజల్ అమ్‌ర షర్‌రున్ లీ, ఫీ దీనీ వ మఆషీ, వ ఆఖిబతి అమ్‌రీ, ఫస్‌రిఫ్‌హు అన్నీ, వస్‌రిఫ్‌నీ అన్‌హు, వఖ్‌దుర్ లియల్ ఖైర, హైసు కాన, సుమ్మ అర్‌జినీ బిహీ''

https://teluguislam.net


(ఓ అల్లాహ్ ! నేను నీ జ్ఞానం ద్వారా, నీ నుండి మేలు కోరుతున్నాను. నీ శక్తి ద్వారా నాకు శక్తిని ప్రసాదించు. నీ మహా అనుగ్రహాన్ని కోరుతున్నాను. నిశ్చయంగా నీకే శక్తి ఉంది. నాకు ఎలాంటి శక్తి లేదు. నీకు అంతా తెలుసు నాకు ఏమీ తెలియదు. ఆగోచర జ్ఞానం కలవాడవు నీవే. ఓ అల్లాహ్! ఈ పని (దేనిని గురించి ఇస్తేఖారా చేస్తున్నారో దానిని ప్రస్తావించాలి)ధార్మికంగా సామాజికంగా, సంపాదనంగా, మోక్షపరంగా, నా కొరకు మేలైనదైతే నాకై నిశ్చయించు. దానిని నా కొరకు ప్రసాదించు. ఓ అల్లాహ్! ఈ పని ధార్మికంగా, సంపాదనపరంగా, మోక్షపరంగా కీడైనదైతే దాన్నుండి నాకు నా నుండి దాన్ని దూరంగా ఉంచు. ఎక్కడున్నా సరే నాకు మేలును ప్రసాదించు. దాని ద్వారా నాకు సంతృప్తిని ప్రసాదించు). (బుఖారీ)

ఎవరైతే తమ ప్రభువు నుంచి శుభాలు కోరుకుంటూ విశ్వాసులైన ముస్లిములను కూడా సంప్రదించి తన పని గురించి పూర్తి విచారణ జరిపి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాడో, అతను ఎన్నడూ వ్యాకులతకు లోనుకాడు. ఎందుకంటే అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ‘ఓ ప్రవక్తా! కార్య నిర్వహణలో వారిని సంప్రదిస్తూ ఉండు ఏదైనా పని గురించి తుది నిర్ణయానికి వచ్చినప్పుడు, అల్లాహ్‌పై భారం మోపు. నిశ్చయంగా అల్లాహ్ తనను నమ్ముకున్న వారిని ప్రేమిస్తాడు’ (సూరతు ఆలి ఇమ్రాన్: 159).